షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 7 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 14 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 7 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 14 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



## నేరస్తులకు వైసీపీ మద్దతివ్వడం సిగ్గుచేటు

- ఏపీ హోంమంత్రి అనిత
- సొంత తల్లి, చెల్లిపై సోషల్ మీడియా దారుణంగా ట్రోల్ చేసిన వ్యక్తులకు మద్దతివ్వడం, వారిని పోలీసులు అరెస్టులు చేస్తే గగ్గోలు పెట్టడం వైసీపీ నాయకులకే చెల్లింది
- జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్లు మాట్లాడారు
- మీ ఇంట్లోని సభ్యులపై కూడా ఎవరైనా తప్పుడు పోస్టింగులు చేస్తే కూటమి ప్రభుత్వం వదిలిపెట్టే ప్రసక్తే లేదు

# సైనికుల్లో కానరాని ఉత్సాహం

- తమ నాయకుడు శాసించే స్థాయిలో ఉంటారని భావించారు
- అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ చూసిన తర్వాత జనసైనికుల్లో ఒకింత నిరుత్సాహం
- ఎన్నికలకు ముందు జనసైనికుల అంచనాలు వేరుగా ఉన్నాయి.
- తాము ఎన్నికలకు ముందు ఊహించుకుంది వేరు..
- ప్రస్తుతం జరుగుతున్నది వేరుగా ఉండటంతో ఒకింత నిరాశకు లోనవుతున్నారు



**అమరావతి**

ఎన్నికలకు ముందు జనసైనికుల అంచనాలు వేరుగా ఉన్నాయి. తమ నాయకుడు శాసించే స్థాయిలో ఉంటారని భావించారు. అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ చూసిన తర్వాత జనసైనికుల్లో ఒకింత నిరుత్సాహం ఏర్పడింది. తాము ఎన్నికలకు ముందు ఊహించుకుంది వేరు.. ప్రస్తుతం జరుగుతున్నది వేరుగా ఉండటంతో ఒకింత నిరాశకు లోనవుతున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికుల్లో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు. కనీసం పట్టుబట్టి పదవులు సాధించుకోవాల్సిన సమయంలోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ అవలంబిస్తున్న ధోరణి వారికి మింగుడుపడకుండా ఉంది. అయితే బయటకు కక్కలేక, మింగలేక అవస్థలుపడుతున్నారు. ఊహించుకున్నట్లుగా. కూటమి ఏర్పాటుకు పవన్ కల్యాణ్ కావడంతో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా పవన్ కల్యాణ? తో పాటు జనసేనకు కూడా ప్రాధాన్యత ఉంటుందని భావించారు. కేబినెట్ లోనూ మూడు మంత్రి పదవులు ఇవ్వడంతో కొంత తేలిపోయారు. ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల రెండు జాబితాల్లోనూ - మిగతా3లో



## మీ కాళ్లపై మీరు నిలబడండి..

- అజిత్ పవార్ వర్గానికి 'సుప్రీం' అడ్వైజ్..
- ఎన్నికల్లో శరద్ పవార్ ఫొటోను ఉపయోగించొద్దు
- ఎందుకంటే రెండు పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలున్నాయి
- శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కోర్టుకు వచ్చే బదులు ఎన్నికలపై దృష్టి సారించాలి

# బాబూ.. నీ మీద 420 కేసు ఎందుకు పెట్టకూడదు?

- నాతో పాటు వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా ట్వీట్ చేస్తారు
- చంద్రబాబుకు అప్పు రత్న బిరుదు ఇవ్వాలి
- సూపర్ సిక్స్ ఎగ్గొట్టేందుకు అన్నీ అబద్ధాలే
- ఎన్నికల ముందు రాష్ట్ర అప్పులు రూ. 14 లక్షల కోట్లు అని దుష్ప్రచారం
- మా ప్రభుత్వం దిగిపోయే నాటికి 6 లక్షల 46 వేల కోట్లు అప్పు మాత్రమే
- ఏపీ బడ్జెట్‌పై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి
- చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అంటూ విమర్శలు
- మోసాలు బయటపడతాయనే బడ్జెట్ ఆలస్యం చేశారని ఆరోపణ



**అమరావతి**

కూటమి సర్కార్ మభ్యపెట్టే బడ్జెట్ ప్రవేశపెట్టిందని.. 8 నెలల పాటు బడ్జెట్ పెట్టకుండా ఎందుకు సాగదీశారంటూ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎన్నికల ముందు రాష్ట్ర అప్పులు రూ. 14 లక్షల కోట్లు అని దుష్ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చాక కూడా చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారు. చివరకు గవర్నర్‌తో కూడా అబద్ధాలు చెప్పించారు. సూపర్ సిక్స్ హామీలను ఎగ్గొట్టేందుకు బాబు దుష్ప్రచారం చేశారు. 2018%-%19 నాటికి రూ.3 లక్షల 13 వేల కోట్ల అప్పు. మా ప్రభుత్వం దిగిపోయే నాటికి 6 లక్షల 46 వేల కోట్లు అప్పు. రూ.14 లక్షల కోట్లు అప్పు చేశామని - మిగతా3లో



## బుల్డోజర్ చర్యకు అధికారులదే బాధ్యత

- నష్టపరిహారం చెల్లించాలి
- సుప్రీం కీలక మార్గదర్శకాలు
- రాత్రిపూట ఇళ్లు ఖాళీ చేయించి మహిళలు, పిలలను రోడ్లపై నిలబెట్టడం సరైన చర్యకాదు

# ఈ సారి కేడర్‌కు ప్రాధాన్యం



- మొన్నటి ఎన్నికలతో చాలా వరకూ డీలా పడిపోయారు
- ఆయన ఊహించని అపజయాన్ని చవి చూశారు
- ఆయన అంచనాలకు అందని ఓటమి ఇది
- ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు కారణమని ఆయన చెబుతున్నప్పటికీ ప్రజల్లో కూడా కొంత వ్యతిరేకత వస్తుందని ఆయనకు అర్థమయింది.
- చివరకు ఓటమికి ప్రధాన కారణం తనవైపు అన్ని వేళ్లు చూపిస్తుండటమేనని అనుకోవాలి
- తన పోకడ వల్లనే వైసీపీ క్యాడర్ దూరమయిందని ఆయనకు తెలిసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ మొన్నటి ఎన్నికలతో చాలా వరకూ డీలా పడిపోయారు. ఆయన ఊహించని అపజయాన్ని చవి చూశారు. ఆయన అంచనాలకు అందని ఓటమి ఇది. ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు కారణమని ఆయన చెబుతున్నప్పటికీ ప్రజల్లో కూడా కొంత వ్యతిరేకత వస్తుందని ఆయనకు అర్థమయింది. క్యాడర్ కూడా తమకు సరిగా సహకరించలేదని పూర్తిగా అర్థమయింది. సొంత జిల్లా కడపతో పాటు రాయలసీమలోని అన్ని జిల్లాల్లో కూటమి దాదాపు ఎక్కువ స్థానాలలో విజయం సాధించడంతో ఆయనకు ఏం జరిగిందో కూడా అర్థం కావడం లేదు. కనీసం ఓటమికి గల కారణాలను వెతుక్కునేందుకు కూడా జగన్ సిద్ధపడటం లేదు. ఎందుకంటే ఏ కారణం వెతికినా.. చివరకు ఓటమికి ప్రధాన కారణం - మిగతా3లో

## త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్



మెగా డీఎస్సీపై మంత్రి లోకేష్ క్లారిటీ

- అధికారులు తగినంత సమయం కావాలని అడిగారు.
- ఇప్పుడు ఇచ్చే నోటిఫికేషన్ పకడ్బందీగా వేయాలని వారికి చెప్పాం
- యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వచ్చే ఏడాది భర్తీచేస్తాం




## అలాచేస్తే... ఇంటింటికి రూ.75,000

- కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం చాలాకాలంగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్నాయి
- ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతం నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు
- కానీ ప్రజలు మాత్రం పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారు
- ఆయా వర్గాల హక్కులను బలహీనపరచేందుకు, చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది

# బాబూ.. నీ మీద 420 కేసు ఎందుకు పెట్టకూడదు?

-మొదటిపేజీ తరువాయి

దుష్ప్రచారం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చేనాటికి రూ.1.30 లక్షల కోట్లు ఉంటే ఆయన దిగిపోయే నాటికి రూ.3.13 లక్షల కోట్లు అంటే 19.4 శాతం అప్పులు చేశారు. మా హయాంలో రూ.6.46 కోట్లు ఉంది. అప్పుల సగటు వద్ధి రేటు 11.45 శాతం మాత్రమే ఉంది. నాన్ గ్యారంటీ అప్పులు గమనించినా కూడా చంద్రబాబు హయాంలో రూ.8638 కోట్లు అప్పులు ఉంటే రూ.77,223 కోట్లకు తీసుకెళ్లారు. 54.97 శాతం అప్పులు పెరిగాయి. మా హయాంలో 1.4 శాతం మైనస్‌లో ఉంది. ప్రభుత్వ అప్పులు చూస్తే..చంద్రబాబు హయాంలోనే ఎక్కువ అప్పులు చేశారు. ఫైనాన్స్ శాఖను చక్కగా నడిపినందుకు వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వానికి పిలిచి అవార్డు ఇవ్వాలి.

**మా హయాంలోనూ వారు వచ్చారు**

ఆదిత్య మిట్టల్, కుమారమంగళం బిల్లా వారి పరిశ్రమలకు మా హయాంలోనే శంకుస్థాపన చేశారు. ముఖేష్ అంబానీ విశాఖకు వచ్చి మాతో రిలేషన్‌షిప్ పెంచుతూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. 2024 ఫిబ్రవరిలోనే 8 బయో ఎథనాల్ ప్రాజెక్టులు ఏపీలో కట్టడం మొదలుపెట్టారు. ఆదిత్యమిట్టల్ ఒరిస్సాలో గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. కానీ లోకేష్ ఏపీలో ఈ ఫ్యాక్టరీ కడుతున్నారని తప్పుడు ప్రచారం చేశారు. తీరా పెట్టుబడులు పెట్టేవారిని చెడగొడుతున్నారు. సజ్జన్ జిందాల్ కడపలో ఐరాన్ స్టీల్ ప్లాంట్‌కు ఫౌండేషన్ వేశారు. ఆయనను బెదరగొట్టి వెనక్కి పంపిస్తున్నారు. ఇది చంద్రబాబు ఇండస్ట్రీయల్ పాలసీ. పవర్ డిస్కమ్‌లను పరిశీలిస్తే 2014%-%2019 మధ్యలో నష్టాలు ఉన్నాయి. చంద్రబాబు గద్దె ఎక్కకముందు రూ.6683 కోట్లు ఉంటే..ఈయన గద్దె దిగేనాటికి రూ.22800 కోట్లకు ఎగబాకాయి. మా హయాంలో కేవలం రూ.395 కోట్లు మాత్రమే అదనంగా పెరిగాయి. దీనికి అవార్డు ఇవ్వాలి. చంద్రబాబు హయాంలో డిస్కంలో రూ.86 వేల కోట్లు బకాయిలు పెట్టారు. 23.88 శాతం అప్పులు పెరిగాయి. మా ప్రభుత్వం హయాంలో డిస్కమ్ అప్పులు రూ.36 వేల కోట్లు మాత్రమే పెరిగాయి. 7.28 శాతం మాత్రమే మా హయాంలో అప్పులు పెరిగాయి. చంద్రబాబు హయాంలో డిస్కమ్‌లకు కేవలం రూ.13256 కోట్లు మాత్రమే ఫైనాన్స్ సపోర్టు చేసింది. మా హయంలో రూ.48780 కోట్లు డిస్కమ్‌లకు ఇచ్చాం. చంద్రబాబు బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు కేటాయింపులు కనిపించడం లేదు. మా బడ్జెట్‌లోనే కనిపించేలా 22 పథకాలకు కేటాయింపులు చూపించాం. ప్రతి బడ్జెట్‌నూ సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశాం. ఏకంగా ఐదేళ్లలో రూ.2.75లక్షల కోట్లు డీబీటీ ద్వారా అందించాం. చంద్రబాబును ఒక్కటే అడుగుతున్నాను. ఈ పథకాలు ఏమయ్యాయి. బాబు..ఇది ఏమన్న బడ్జెటా?.

**ఇదిగో చంద్రబాబూ నీ మోసం..**

ఇదిగో నీ మోసం..ఎన్నకల వేళ ఇది చేస్తామని చెప్పిన సూపర్ సిక్స్..దీనికి రూ.74 వేల కోట్లు అవసరం. చంద్రబాబు ..నీవు చేసింది మోసం కాదా? నీవు చెప్పింది అబద్ధం కాదా? నీవు చేసింది ఆర్గనైజ్డ్ క్రైం కాదా?. నీ మీద 420 కేసు ఎందుకు పెట్టకూడదని నేను ట్వీట్ చేస్తున్నాను. నాతో పాటు వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలుకూడా ట్వీట్ చేయాలని పిలుపునిస్తున్నాను. అరెస్టు చేయాల్సి వస్తే మొదట నన్ను అరెస్టు చేయండి. ఎందుకు బడ్జెట్లో ఈ పథకాలకు కేటాయింపులు చేయలేదని ప్రశ్నిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ట్వీట్ చేయాలని వైయస్ జగన్ పిలుపునిచ్చారు.

"మేం 2019లో అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం అప్పులు రూ.3.13 లక్షల కోట్లు. 2024లో మేం అధికారం నుంచి దిగిపోయే నాటికి అప్పులు రూ.6.46 లక్షల కోట్లు. చంద్రబాబు హయాంలో అప్పులు 19 శాతం పెరిగితే... మా హయాంలో పెరిగిన అప్పుల శాతం 15 మాత్రమే. ఇప్పుడు చెప్పండి... అప్పు రత్న పురస్కారం ఎవరికి ఇవ్వాలి? ఆర్థిక క్రమశిక్షణ పాటించింది ఎవరు?" అంటూ జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ఇప్పుడు కూడా అబద్ధాలు చెబుతుండడం చూస్తుంటే సూపర్ సిక్స్ హామీలకు ఎగనామం పెట్టేట్టున్నాడని జగన్ దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు.... ఈ ఆరు నెలల్లోనే రూ.17 వేల కోట్ల మేర విద్యుత్ బిల్లులు బాదేశాడని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రానికి రిలయన్స్ వచ్చింది... మేం ఉన్నప్పుడే అంబానీ, అదానీ ఏపీకి వచ్చారు.... కానీ ఆ ప్రాజెక్టులన్నీ తామే తీసుకువచ్చినట్టు కూటమి నేతలు చెప్పుకుంటున్నారని జగన్ విమర్శించారు.

# ఈ సారి కేడర్‌కు ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి



తనవైపు అన్ని వేళ్లు చూపిస్తుండటమేనని అనుకోవాలి. తన పోకడ వల్లనే వైసీపీ క్యాడర్ దూరమయిందని ఆయనకు తెలిసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకే ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెబుతున్నారు. సామాజిక వర్గాల నినాదం కూడా పనిచేయలేదు. అభ్యర్థులను మార్చినా ఫలితం మారలేదు. ఎన్ని కోట్ల రూపాయలు బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో చెప్పిన సమయానికి జమ చేసినా ఈవీఎంల బటన్ మాత్రం తనకు అనుకూలంగా పడలేదు. దీంతో తాను చేసిన తప్పొప్పులను జగన్ లోలోపల సమీక్షించుకునే పరిస్థితికి వచ్చారు. మరోవైపు ఒంటరిపోరాటం కూడా ఓటమికి ఒక కారణంగా ఆయన చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు కూటమి గట్టినప్పుడల్లా విజయం సాధించి ముఖ్యమంత్రి అవుతున్నారు. ఓట్లు బదిలీ జరగడంతో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద సరైన విధంగా ఏర్పాట్లు, క్యాడర్ అందుబాటులో ఉండేందుకు పొత్తు ఉపయోగపడుతుందన్నది చంద్రబాబు ఆలోచన కార్యరూపం దాల్చిన తర్వత జగన్ కూడా అర్థమయింది. అందుకే జగన్ ఆలోచనల్లో కూడా మార్పు వస్తున్నట్లు కనిపిస్తుంది. ఈసారి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే కంటే పొత్తులతో కలసి వెళ్లడం మంచిదన్న అభిప్రాయంతో జగన్ ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీని వల్ల ప్రతిపక్ష బలం పెరగడం అటుంచి.. నైతికంగా మద్దతు లభిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. అయితే ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలన్న దానిపై జగన్ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. కాంగ్రెస్ తో చేతులు కలపలేరు. అలాగే కూటమిలో ఉన్న బీజేపీని బయటకు తెచ్చి పొత్తు పెట్టుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో జగన్ చూపు వామపక్ష పార్టీలపై పడిందని చెబుతున్నారు. కొన్ని స్థానాలు ఇచ్చి కూటమి ఏర్పాటు చేసుకుంటే తనకు నైతిక బలం పెరుగుతుందని, వాయిస్ కూడా ఎక్కువవుతుందని జగన్ భావిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ప్రతిపాదన వారి నుంచి వస్తే జగన్ కాదనలేని పరిస్థితిలో ఉన్నారు. జగన్ మాత్రం నేరుగా వారి వద్దకు పొత్తుకు రా.. రా రమ్మని మాత్రం అడగరట. వామపక్షాలు వస్తామంటే కాదనరట. మరి పొత్తులతో వచ్చే ఎన్నికలకు జగన్ సిద్ధమవుతున్నారన్న ప్రచారం మాత్రం ఫ్యాన్ పార్టీలోనే జోరుగా సాగుతుంది.

# నగరంలో జలమయమైన రహదారులు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఒంగోలు నగరంలో ఉదయం నుండి చల్లటి వాతావరణం నెలకొంది. ఉదయం నుండి విడతల వారీగా కురుస్తున్న వర్షంకు వివిధ పనులపై వెళ్లే నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కురుస్తున్న వర్షాలకు రోడ్లపై చేరిన వర్షపు నీరు, రిమ్స్ హాస్పటల్ ఎదురుగా ఉన్న రోడ్, భాగ్యనగర్ ఫోర్త్ లైన్, ట్రంక్ రోడ్, ఆర్టీసీ బస్టాండ్, కర్నూల్ రోడ్, కొత్త కూరగాయల మార్కెట్ సెంటర్ రోడ్‌లపై జలపాతంలా నీళ్లు పారుతుండడంతో వాహనాలు కదలక, నీళ్లలో నడవలేక, వాహన దారులు, పాదాచారులు ఇబ్బంది పడ్డారు.

## త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్



**అమరావతి :** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. తెలుగుదేశం ఆవిర్భావం తరువాత 11 డీఎస్సీలు వేశారని.. లక్షా 50 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. ఇందులో 9 డీఎస్సీలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసినవే అని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీ వేశారని.. దానిలో భాగంగా టెట్ తరువాత డీఎస్సీ వెయాలని నిర్ణయించామన్నారు. డీఎస్సీకి త్వరలోనే నోటిఫికేషన్ 16 వేల పైచిలుకు పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగ యువత పోరాటం మూలంగానే 93 శాతం విజయాన్ని అందుకున్నామన్నారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో తొలి హామీ 20 లక్షల ఉద్యోగాలు అని.. దానికి ఉన్న మంత్రి వర్గ ఉపసంఘంకు తనను ఛైర్మన్‌గా సీఎం చంద్రబాబు నాయుడు నియమించారని తెలిపారు.

**డీఎస్సీపై స్పష్టత..**

డీఎస్సీ పై గతంలో ఎన్ని కేసులు పడ్డాయో వాటిని స్టడీ చేయమని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అధికారులు తగినంత సమయం కావాలని అడిగారన్నారు. ఇప్పుడు ఇచ్చే నోటిఫికేషన్ పకడ్బందీగా వేయాలని వారికి చెప్పామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వచ్చే ఏడాది భర్తీచేస్తామని ప్రశ్నోత్తరాలు సందర్భంగా మంత్రి లోకేస్ సమాధానం ఇచ్చారు. సమాధానం ఇచ్చిన మంత్రి లోకేష్

**బడ్జెట్‌పై చర్చ..**

ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది. ఎమ్మెల్యే కూన రవి కుమార్ చర్చను మొదలుపెట్టారు. 2014లో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం అప్రజాస్వామికంగా రాష్ట్రాన్ని విభజించారన్నారు. గత ప్రభుత్వం విధ్వంసంతో పాలనను ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రాన్ని దెబ్బతీసి అన్ని వ్యవస్థలను నాశనం చేశారన్నారు. 2019-24 మధ్య కాలంలోని జగన్ ప్రభుత్వం కంటే బ్రిటీష్ ప్రభుత్వమే మేలంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ వచ్చాక విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారని.. అలాగే నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టును నిలిపేశారని... అమరావతిని కూడా నిలిపేశారని మండిపడ్డారు. ఏజెన్సీలు మార్చడం వల్ల దయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందనని కూన రవి కుమార్ పేర్కొన్నారు.

## నేరస్తులకు వైసీపీ మద్దతివ్వడం సిగ్గుచేటు

**అమరావతి :** సోషల్ మీడియాలో సభ్య సమాజం తలదించుకునేలా పోస్టులు పెడుతున్న వారికి వైసీపీ నాయకులు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని ఏపీ హెూంమంత్రి అనిత వైసీపీ నాయకులను ఆరోపించారు. నీచమైన పోస్టులు పెట్టేవారిని పోలీస్‌స్టేషన్‌కు కాకుండా ఎక్కడకు తీసుకెళ్లాలని ప్రశ్నించారు. విజయవాడలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ సొంత తల్లి, చెల్లిపై సోషల్ మీడియా దారుణంగా ట్రోల్ చేసిన వ్యక్తులకు మద్దతివ్వడం, వారిని పోలీసులు అరెస్టులు చేస్తే గగ్గోలు పెట్టడం వైసీపీ నాయకులకే చెల్లిందని విమర్శించారు. జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్లు మాట్లాడారని ఆరోపించారు. మీ ఇంట్లోని సభ్యులపై కూడా ఎవరైనా తప్పుడు పోస్టింగులు చేస్తే కూటమి ప్రభుత్వం వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైసీపీ కార్యకర్తలు పెట్టిన పోస్టింగ్‌లపై అరెస్టు చేయకుండా అడ్డుకునేందుకు కోర్టులో కొందరు కేసులు వేయగా కోర్టు కూడా వారికి మొట్టికాయలు వేసిందని అనిత వెల్లడించారు. కర్నూలు జిల్లాలో బాలికపై వైసీపీ సర్పంచ్ అత్యాచారానికి పాల్పడ్డాడని అతడు పరారీలో ఉన్నాడని తెలిపారు. అతడిపై పోక్సో కేసు నమోదు చేశారని తెలిపారు. జగన్‌కు దమ్ముంటే బాలిక కుటుంబాన్ని పరామర్శించాలని సూచించారు. మాజీ మంత్రి మేరుగు నాగార్జున అసభ్యప్రవర్తించాడని ఓ మహిళ ఫిర్యాదు చేసిందని వివరించారు. వైసీపీ నాయకుల దురాగతాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా మహిళలు, యువతులు, బాలికలపై దుష్ప్రచారాలు చేయవద్దని కోరారు.

## సైనికుల్లో కానరాని ఉత్సాహం

-మొదటిపేజీ తరువాయి


తమకు అన్యాయం జరిగిందన్న ఫీలింగ్ లో గాజు గ్లాస్ పార్టీ కార్యకర్తలున్నారు. పార్టీ జెండాను పట్టుకున్న వారికి పదవులు ఇవ్వాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ పట్టుబట్టకుండా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏది ఇస్తే అది తీసుకునేందుకు సిద్ధపడటంతో ఒకింత ఇబ్బందిగా ఫీలవుతున్నారు. ఈపరిస్థితిని తాము ఊహించలేదంటున్నారు.. నిజానికి పవన్ కల్యాణ్ పట్టుబడితే మరికొన్ని నామినేటెడ్ పోస్టులు జనసేన నేతలకు దక్కి ఉండేవనభావన వ్యక్తమవుతుంది. జమిలి ఎన్నికలు వస్తున్నాయన్న నేపథ్యంతో పాటు 2027 ఎన్నికల్లో కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్న చంద్రబాబు నుంచి వీలయినన్ని పదవులను సంపాదించి పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ ఇలా వ్యవహరించడమేంటన్న ప్రశ్నలు సహజంగానే కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన వారిని కాదని, వేరే వారికి పదవులు ఇవ్వడం, రాష్ట్ర కార్యాలయంలో టచ్ లో ఉన్నవారికే ఎక్కువ పదవులు కట్టబెట్టడం కూడా జనసైనికుల కోపానికి కారణంగా కనిపిస్తుంది. అయితే అది పెద్ద స్థాయిలో కనిపించకపోయినప్పటికీ పవన్ కల్యాణ్ ను నేరుగా ప్రశ్నించడానికి కూడా వారికి అవకాశం లేదు. ప్రశ్నించిన వారికి సరైన సమాధానం లేకపోగా పక్కన పెడుతుండటం కూడా వారి మౌనానికి కారణంగా తెలుస్తుంది. తమకు అవకాశం ఉన్నప్పుడు పదవులతో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించకుండా కేవలం అధికార పార్టీని కీర్తిస్తూ ఉండటం వల్ల పార్టీ ఎలా బలోపేతం అవుతుందన్న ప్రశ్న కింది స్థాయి క్యాడర్ నుంచి వినిపిస్తుంది. దీంతో జనసైనికులు ఇప్పటికిప్పుడు బయట పడకపోయినా.. పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్న తీరు మీద మాత్రం ఒకింత అసంతృప్తి .. అసహనం మాత్రం బయలుదేరిందనే చెప్పాలి.

## బంగారు బాలోత్సవాల కార్యక్రమాలను విజయవంతం చేయాలి

ఎంపీడీవో వసంత నాయక్




**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 13)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన బంగారు బాలోత్సవాల కార్యక్రమం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నవంబర్ 14 గురువారం బాలల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు సచివాలయం సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో వి.వసంతరావు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు,బాల కార్మికులు, బాలల హక్కుల గురించి అలాగే పాఠశాల వెళ్లకుండా మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థుల గురించి బాలల భవిష్యత్ గురించి వివరించి చెప్పాలని తెలియజేసారు. ఈ కార్రమాన్ని ప్రతి ఒక్క గ్రామంలో నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్డి శ్రీనివాసులు, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ సామ్యూల్, పంచాయితీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# అదిగదిగో ఆకాశం అద్భుతమైన

ఆకాశం మబ్బుల్లో ఆకాశం మంచుతెరల ఆకాశం.
నీలి నీలి ఆకాశం నిర్మలమైన ఆకాశం
అందమైన ఆకాశం అద్భుతమైన ఆకాశం.
నల్లని మబ్బుల్లో ఆకాశం కుంభవృష్టి
కురిపించే వర్షపు మేఘాల ఆకాశం అందమైన ఆకాశం.
చక్కని చుక్కల ఆకాశం చల్లని చంద్రుని ఆకాశం
అంతరిక్ష విజ్ఞాన ఆకాశం వింతల విశేషాల వినీలాకాశం..!!

(ఒంగోలు నగరంలో బుధవారం సాయంత్రం ఆకాశం పలు వర్ణాల అందాలతో ప్రజలను కనువిందు చేసిన దృశ్యం షణ్ముఖ వెలుగు దిన పత్రిక స్టాఫ్ ఫొటో గ్రాఫర్ ఉబ్బా అశోక్ తన కెమెరాలో బంధించారు ఇలా....!!)



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
గురువారం 14 నవంబర్ 2024
ప్రకాశం


# 14వ తేదీ నుంచి బంగారు బాల్యం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)

ఈ నెల 14వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా వారం రోజులపాటు "బంగారు బాల్యం" కార్యక్రమం కింద "బంగారు బాలోత్స వాలు" నిర్వహించబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారి యా చెప్పారు. ఈ వారోత్సవాల నిర్వహణ, భాగస్వామ్యం, ఏర్పాట్లపై బుధవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారం రోజులపాటు బంగారు బాల్యానికి శ్రీకారం - బాలోత్సవాలతో ప్రారంభం, మన హక్కులు తెలుసుకుందాం, మనకోసం మనం, మా పిల్లలు మా బాధ్యత, సదా బాలల సేవలో, మా కళలు-మా స్వప్నాలు, చేయి చేయి కలుపుదాం-బంగారు బాల్యాన్ని అందిద్దాం. అనే ఇతివృత్తాలతో ప్రత్యేక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజూ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. - మిగతా3లో

# సిఐడి మాజీ ఏఎస్పీ విజయ్‌పాల్‌ను విచారించిన ప్రకాశం ఎస్పీ దామోదర్




(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 13)

నర్సాపురం మాజీ ఎంపి, ప్రస్తుత ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు పై వేధింపుల కేసులో గత ప్రభుత్వం లో సిఐడి దూకుడు పెంచిందన్న అభియోగాలు ఉన్నాయి. ఇంటిరాగేషన్ పేరుతో తీసుకువచ్చి ఇబ్బంది పెట్టారని రఘురామకృష్ణంరాజు మాజీ సిఐడి ఏఎస్పీ విజయ్‌పాల్ పై కేసును సైతం పెట్టారు. ఈ కేసు కాస్త హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు సాగింది. ఎట్టకేలకు విజయ్‌పాల్ అప్పట్లో కేసు నుంచి బయటపడ్డారు. కానీ - మిగతా3లో

## రాజశేఖరా..

# నీ పై మోజు తీరలేదురా...?




- ప్రభుత్వం ఏదైనా ఆయన పై మోజెందుకో
- వైసిపి హాయంలో చక్రం తిప్పింది ఆయనే
- కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పుతుంది ఆయనే....
- పేరుకు పంచాయితీ కార్యదర్శి అయినా...
- అంతకుమించి హోదా ఆయనకే సొంతం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 13)

ఆయన పేరుకు పంచాయితీ కార్యదర్శి.. అయినా రెండు పంచాయతీలను తన గుప్పెట్లో పెట్టుకుని ఫ్యాను గాలి చల్లదనం వల్ల ఈఓఆర్‌డిగా పదవీ బాధ్యతలు చేపట్టాడు. అప్పటి మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ అండదండలతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణంలో, పట్టణ ప్రజలు కట్టిన ఇంటి, నీటి పన్నుల నిధులను దాదాపు రూ.80 లక్షలు ఖర్చు పెట్టడం పై విమర్శలు తీవ్రస్థాయిలో తలెత్తాయి. అదే విధంగా మార్కెట్ కాంప్లెక్స్ రూముల నిర్మాణంలో మాజీ మంత్రి సురేష్ బినామికి నజరానాగా ఇచ్చి మంత్రి మన్ననలు పొందడం ఇప్పటికీ కూడా కూటమి ప్రభుత్వం ఆరా తీయడం రాజశేఖర మహాత్యమే... మాజీ మంత్రి సురేష్ అండదండలతో - మిగతా3లో

## కనిగిరి రియల్ హీరో

# ఎమ్మెల్యే ఉగ్ర

- కనిగిరి కి బయో గ్యాస్ ప్లాంట్‌కు
- డిశంబర్‌లో భూమి పూజ
- అభివృద్ధి వైపే ఉగ్ర అడుగులు
- " బుర్రా " పాలనలో అభివృద్ధి " బండి సున్నా "
- ఉగ్రకు ప్రశంసల వెల్లువ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 13)

కరువుకు కేరాఫ్ కనిగిరి... కనిగిరి వలసలకు నిలయం... సాగు, తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు...వలసల నివారణ కోసం 2009లోనే ఎమ్మెల్యే ఉగ్ర కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిమ్జ్ (పారిశ్రామిక కారిడార్)ను మంజూరు చేయించారు. ఆ తర్వాత పాలకులు దాని గురించి పట్టించుకోలేదు. అభివృద్ధే అజెండాగా పని చేస్తూ కనిగిరి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పరితపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే ఉగ్ర అభివృద్ధి పనుల కోసం అన్వేషణ చేస్తున్నారు. రిలయన్స్ సంస్థ 65 వేల కోట్ల పెట్టుబడులతో భారతదేశంలో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మన రాష్ట్రానికి 500 బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలోనే మొదటగా డిశంబర్ నెలలో బయోగ్యాస్ ప్లాంట్‌కు కనిగిరి నియోజకవర్గంలోని పామూరు-పీసీపల్లి మండలాల్లోని భూముల్లో బయోగ్యాస్ ప్లాంట్‌కు భూమి పూజ చేయనున్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రయత్నం చేసి కనిగిరి నియోజకవర్గంలో మొదటి బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనుండడంతో పార్టీలకు అతీతంగా కనిగిరి ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే - మిగతా3లో



# వైద్యుల నిర్లక్ష్యం..!

## ఒంగోలు రిమ్స్‌లో దివ్యాంఘురాలు మృతి

2లో

# 14వ తేదీ నుంచి బంగారు బాల్యం కార్యక్రమం

-మొదటిపేజీ తరువాయి

ఈ దిశగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించడంతోపాటు ప్రజా ప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తూ ర్యాలీలు, కమ్యూనిటీ మీటింగ్స్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బాలల హక్కులు, వాటి పరిరక్షణకు ఉన్న చట్టాలు, ప్రభుత్వ పథకాలు, వాటిని పొందేందుకు అర్హతలు, తదితర అంశాలపై విస్తృత స్థాయిలో సమాజంలోని అన్ని వర్గాలకు అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి పోటీలలో విజేతలకు జిల్లా స్థాయిలోనూ పోటీలు నిర్వహించి ఈ నెల 20వ తేదీన ఒంగోలులోని మినీ స్టేడియంలో ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. విజేతలైన విద్యార్థులతోపాటు ఆయా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న అధికారులకు కూడా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కేవలం వారోత్సవాలతోనే సరిపెట్టకుండా జిల్లాలోని 0-18 ఏళ్ల బాలల హక్కుల పరిరక్షణ, వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేసేలా సంబంధిత శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నెలా మొదటి శుక్రవారం గ్రామ స్థాయి కమిటీ సమావేశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రెండో శుక్రవారం మండల, మూడో శుక్రవారం డివిజన్, నాలుగో శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఉంటుందన్నారు. స్కూల్ నుంచి




డ్రాపవుట్, బాల కార్మిక, బాల్య వివాహం, అనారోగ్యాల బారిన పడే బాలలను గుర్తించి ప్రతి ఒక్కరి పరిస్థితికి తగినట్లుగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని స్పష్టం చేశారు. పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ అవతరించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా విద్యావంతమైన, ఆరోగ్యకరమైన, బాల్య వివాహ రహితమైన, బాల కార్మిక రహితమైన ప్రకాశం జిల్లా కూడా ఆవిష్కృతమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి డివిజన్లోనూ ఒక మండలాన్ని ఎంపిక చేసి అందులోని గ్రామాలన్నీ చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామాలుగా మార్పు చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఈ దిశగా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డి.ఆర్.ఓ. బి.చినఓబులేసు, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, మెప్మా పి.డి. రవికుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, డి.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, డి.సి. హెచ్.ఎస్. సూరిబాబు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీదేవి, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, బి.సి. సంక్షేమ అధికారి అంజల, రిమ్స్ సూపరింటెండెంట్ జమున, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలతోనూ . . .**

పిల్లల బంగారు బాల్యం కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో, బాల్య వివాహ రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కృతమవడంలో ప్రైవేటు పాఠశాలలు కూడా కలిసిరావాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో బుధవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బంగారు బాలోత్సవాలను పండుగ వాతావరణంలో అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని వారికి సూచించారు. విద్యతోపాటు బాలల ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలని, డ్రాపవుట్స్ లేకుండా చూడాలని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పిల్లలందరితో ప్రతిజ్ఞ చేయించాలని చెప్పారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ. కిరణ్ కుమార్ ఒంగోలు నగరంలోని పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.

## తెప్పోత్సవంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబం








**స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహణ**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 13)**

పట్టణంలోని కోనేరు వీధిలో ఉన్న పుష్కరిణి లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తెప్పోత్సం కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ధూప, దీప నైవేద్యం అందజేశారు. స్వామి వారి హారతిని భక్తులకు అందజేశారు. ఈ తెప్పోత్సవం కార్యక్రమంలో భాగంగా తొలుత శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయన సతీమణి కందుల వసంత, కుమార్తె దివ్య నందినిరెడ్డి, కుమారుడు విగ్నేష్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి వారికి సాదర స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు తెప్పోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కమిషనర్ డివిఎస్ నారాయణరావు, ఆలయ మాజీ ఛైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, ఆలయ ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాడు పీసీపల్లి నేడు





### బుర్రా పాలనలో గుంతలు, గోతులు

### ఉగ్ర పాలనలో సిమెంటు రోడ్లు, శుభ్రత

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 13)

పీసీపల్లి మండల కేంద్రంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పై ప్రజలు స్పందిస్తున్నారు. నాడు బుర్రా పాలన, నేటి ఉగ్ర పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. పీసీపల్లిలో ప్రధాన రహదారి గుంతలమయంగా ఉంది. రూ.1.90 కోట్లతో ఎమ్మెల్యే ఉగ్ర సిసి రోడ్లు వేయిస్తుండగా బుర్రా పాలనలో తట్ట మట్టిపోసిన పాపాన పోలేదు. పరిశుభ్రతకు, అపరిశుభ్రతకు పీసీపల్లి కేరాఫ్ గా మారింది. మండల కేంద్రానికి అప్పటి ఎమ్మెల్యే బుర్రా పార్టీ కార్యక్రమాలకు మాత్రమే మొక్కుబడిగా వచ్చే వారు. ఎమ్మెల్యేగా ఉగ్ర ఎన్నికైన తర్వాత రెండు సార్లు జరిగిన మండల పరిషత్ సమావేశానికి హాజరై ప్రజా సమస్యల పై స్పందించారు. అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించారు. నాడు - నేడు పనుల ప్రగతి పై ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.





## రాజశేఖరా..నీ పై మోజు తీరలేదురా..?

-మొదటిపేజీ తరువాయి

ప్రజల ఓటు బ్యాంకుతో గెలిచిన సర్పంచ్‌ను సైతం అంతా నా యిష్టం అంటూ ఏడాదికి రూ.40 లక్షల బేరం కుదుర్చుకుని మేజర్ పంచాయితిని శాసించారనే ఆరోపణలు నేటికీ యర్రగొండపాలెంలో ఏ వీధికి వెళ్ళినా వినిపిస్తుంటాయి. అప్పట్లో టీడీపీ నేతలు సైతం ఆయన పై పలు దఫాలు విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంలో ఏకంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సస్పెండ్ చేసిన జాబితాలో ఈ సార్ పేరు ఉందనే ప్రచారం కూడా లేకపోలేదు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు కాని కూటమి నేతలను సరి చేసుకుని మరీ పెత్తనం చలాయిస్తున్నాడు....

**బదిలీ వేటు వేసినా పట్టుపట్టి....**

గత నెలలో ఈ సారును బదిలి చేసే ప్రక్రియ పెద్ద దుమారమే లేపింది. టిడిపి లోనే రెండు వర్గాలు కుల కుంపటిని నెత్తికెత్తుకుని హడావుడి చేయడం చర్చనీయాంశమైంది. వైసిపి హాయంలో ఐదేళ్లు పంచాయితీ పై పెత్తనం చేసిన ఈ సారును తొలగించి కమ్మ సామాజిక వర్గానికి చెందిన పాత కార్యదర్శి క్రిష్ణమూర్తిని తీసుకువచ్చేందుకు తెలుగుదేశం పార్టీలోని ఓ వర్గం గట్టిగానే ప్రయత్నించింది. అయితే నేనున్నా నీకు భయమేళ అంటూ ప్రస్తుత టిడిపి ఇన్చార్జి అండదండలతో ఆ కార్యదర్శి విధులు నిర్వహించడం విశేషం. ఏ అధికారైనా ఏ ప్రాతంలోనైనా కాల పరిమితి దాటిపోతే బదిలీ చేయడం సహజం. మరి ఈ రాజశేఖరుడు పై నాయకులకు మోజు తీరలేదేమో... ఆయనకు పసుపు పచ్చ తీవాచి వేసి యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ పెత్తానం అంటగట్టారు కూటమి నేతలు. రాజశేఖర్‌రెడ్డి వ్యవహారంపై పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ సాగుతున్నా ఈ సారు మరి కూటమి నేతలను ఎలా ఆకట్టుకున్నారో ఆ దేవుడికే ఎరుక. జనసేన నేతలు సైతం మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటో కూడా అర్థంకాని పరిస్థితిలో ప్రజలున్నారు.

## కనిగిరి రియల్ హీరో ఎమ్మెల్యే " ఉగ్ర "

-మొదటిపేజీ తరువాయి

ఉగ్రను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. కనిగిరి ప్రాంతంలో ఈ బయోగ్యాస్ ప్లాంట్‌కు రిలయన్స్ రూ.130 కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్లాంట్ వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరం. వ్యవసాయ వ్యర్థాలను కూడా ఈ బయోగ్యాస్ తయారీకి వినియోగిస్తారు. లక్షలాది టన్నుల సేంద్రియ ఎరువు కూడా ఉత్పత్తి అవుతుంది. నిరుపయోగంగా ఉన్న బంజరు భూముల ద్వారా తక్కువ ఆదాయం వచ్చే రైతులకు ఈ ప్లాంట్ ద్వారా ఆదాయం పెరగనుంది.

**అభివృద్ధి వైపు ఉగ్ర అడుగులు**

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే గా పని చేసిన కాలంలో పాలేటిపల్లి రిజర్వాయర్, టుబాకో బోర్డు, అలవలపాడు వద్ద పాలేటి పై బ్రిడ్జి వంటి శాస్వత పనులు చేపట్టారు. ఆ తర్వాత వచ్చిన పాలకులు చేసిన అభివృద్ధి నామమాత్రమేనని చెప్పవచ్చు. మళ్ళీ ఈ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ ఉగ్ర శాస్వత అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఐదు హామీలు ఇచ్చారు. వాటిని సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అనుకోకుండా బయోగ్యాస్ ప్లాంట్ ను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తుండడంతో కనిగిరికి ఆ ప్లాంట్ వచ్చేలా చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారు. బయోగ్యాస్ ప్లాంట్ కనిగిరికి రావడంతో కూటమి పార్టీల నాయకులు బుధవారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో సంబరాలు జరుపుకున్నారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్లాంట్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రులు టిజి భరత్, గొట్టిపాటి రవికుమార్, నారా లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**బుర్రా పాలనలో అభివృద్ధి "బండి సున్నా"**

మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ను కనిగిరి ప్రజలకు ఎవరికి రానంత మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించారు. కానీ బుర్రా అభివృద్ధిని మరిచి రాజకీయ వ్యాపారం చేశారు. సొంత లాభం ఉంటేనే మాట్లాడండంటూ నాయకులకు అల్టిమేటం ఇచ్చారు. కనిగిరిలో మొక్కుబడిగా ఉంటూ అమరావతి వైపు కూడా వెళ్ళకుండా బెంగుళూరు, హైదరాబాద్, కనిగిరిలో సొంత వ్యాపారాలకు పరిమితమయ్యారు. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తల నుండే విమర్శలు ఎదుర్కొన్నారు. నాన్ లోకల్ నాయకుడిని ఎమ్మెల్యేగా చేసుకుంటే ఏమి కష్టాలు వస్తాయో కనిగిరి ప్రజలు ఇప్పుడు తెలుసుకున్నారు. బయోగ్యాస్ ప్లాంట్ కనిగిరికి మంజూరు కావడంతో కనిగిరి ప్రజలు ఎమ్మెల్యే ఉగ్ర కు ప్రశంసలు, మాజీ ఎమ్మెల్యే బుర్రా పై విమర్శలు గుప్పిస్తున్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం..!




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)**

నాగులుప్పలపాడుకి చెందిన మల్లెల త్రివేణి అనారోగ్యంతో రిమ్స్‌లో వైద్యం కోసం రాగ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మృతి చెందింది. కేవలం రిమ్స్‌లో వైద్య సిబ్బంది నిర్లక్ష్య ధోరణి ద్వారానే తమ సోదరిని బలి తీసుకున్నారని, మృతురాలి సోదరి మీడియా ముందు అవేదన చెందారు. ఆయాసంగా ఉన్న రోగికి, వైద్యలు లేకుండా నర్సులు మత్తు ఎలా ఇస్తారు? ఇదేమిటని అడిగితే ఇష్టమొచ్చినట్లు సమాధానం చెబుతున్నారు. మా అక్క చావుకు మేము ఎవరిని ప్రశ్నించాలి? ఆవేదన వ్యక్తపరిచారు. వార్డుల్లో కూడా సరిగా వైద్యం చేయక పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారని వాళ్లు తెలిపారు.

## సిఐడి మాజీ ఏఎస్పీ విజయ్‌పాల్‌ను విచారించిన ప్రకాశం ఎస్పీ దామోదర్

-మొదటిపేజీ తరువాయి



విచారణ సమయంలో సహకరించాలని సుప్రీం కోర్టు విజయ్‌పాల్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను విచారణాధికారిగా నియమించడంతో సిఐడి మాజీ ఏఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసు బందోబస్తు మధ్య ఒంగోలులోని ఎస్పీ కార్యాలయానికి బుధవారం రాత్రి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారని రఘురామకృష్ణంరాజు పై కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణాధికారిగా విజయ్‌పాల్ పని చేశారు. అయితే విచారణ సమయంలో తన పై థర్డ్ డిగ్రీకి పాల్పడ్డారని రఘురామకృష్ణంరాజు అప్పటి నుంచి ఆరోపిస్తూనే ఉన్నారు. కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కానీ అప్పటి జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది. తన పై జరిగిన దాడికి సంబంధించి సిఐడికి రఘురామకృష్ణంరాజు మరో సారి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు కేసు విచారణను వేగవంతం చేశారు. అందులో భాగంగా తాజాగా ప్రకాశం ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సిఐడి మాజీ ఏఎస్పీ విజయ్‌పాల్‌ను విచారించారు.

# మా సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె నిర్వహిస్తాం

**108 ఉద్యోగులు**

**కలెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేత**

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 13) :** ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారడం లేదని ఆవేదన చెందుతూ బుధవారం ప్రకాశం జిల్లా 108 ఉద్యోగ సంఘం కమిటీ ఒంగోలు వెళ్లి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా వైద్యాధికారి సురేష్‌కి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా 108 జిల్లా కమిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కూడా మేము ఎన్నోసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మా గోడు విన్నవించుకున్నామని కొన్నిసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేశామని అయినా కూడా సంభంధిత అధికారులు పట్టించుకోలేదని కనీసం ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని ముందుగానే మీద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని తెలియజేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ రాత్రి పగలు తేడా లేకుండా మేము పనిచేస్తున్నామని , సెలవు దినాలలో కూడా ఎమర్జెన్సీ సేవలను అందిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా 108 సర్వీసులు నిర్వహించాలని, అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం, స్లాబ్ ల ప్రకారం అందరికి వేతనాలు చెల్లించాలని, సర్వీసులను బట్టి ఎప్పటికప్పుడు స్లాబ్‌లను



అప్గ్రేడ్ చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ లోని ఐ. యం. టీ పోస్టుల్లో 108 ఐ.యం.టీ లను నియమించాలని, పైలెట్లు ఐయంటీలకు ఇతర ఖాళీల్లో వారివారి అర్హతలను బట్టి వెయిటేజ్ ఇచ్చి నియమించాలని, 8గంటల పని విధానం అమలు చేయాలని, సహజ మరణం, ప్రమాదాల్లో చనిపోయిన ఉద్యోగులకు 25లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన జీవో యం.ఎస్ నెంబర్ 49ప్రకారం అమలు చేసిన నెలకు నాలుగు వేలను తిరిగి పునరుద్ధరించాలని, చెల్లింపులకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులను వారివారి సొంత జిల్లాలకు బదిలీ చెయ్యాలని,



108సేవల్లో ప్రస్తుతం ఉన్న ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలనీ మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని లేనియాడలా ఈనెల 25వ తేది తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా 108 కమిటీ గౌరవ అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు, అధ్యక్షులు బి కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కేవివి నరసింహారావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్ మహేష్, కోశాధికారి ఎమ్ శ్రీనివాసరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, ప్రకాశం జిల్లా 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాటూరివారిపాలెంలో టీడీపీ సభ్యత్వ నమోదు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 13)** మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కాటూరివారిపాలెం గ్రామంలో బుధవారం పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి టీడీపీ సభ్యత్వ నమోదు చేయించి సభ్యత్వం తీసుకోవడం ద్వారా వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పోక శ్రీను, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించిన మంగళకైశిక ద్వాదశి వ్రతం

**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 13)** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో బుధవారం కైశికద్వాదశి సందర్భంగా మండలంలోని దొడ్డవరం గ్రామం, దాసరిపాలెంలోని శ్రీ సీతారాంచంద్రస్వామి దేవాలయంలో మంగళ కైశికద్వాదశి వ్రతం ఘనంగా నిర్వహించడమైనది. రాష్ట్ర వ్యాప్తంగా హరిదాసుల (మాల దాసరి) నివాస ప్రాంతాములలో ఈ కార్యక్రమం టిటిడి కొన్నేళ్ల నుంచి నిర్వహిస్తున్నది. దానిలో భాగంగానే దొడ్డవరం





దాసరిపాలెంలో ఉదయం హరినామస్మరణతో నగర సంకీర్తన, హెూమం, దంపతులచే సామూహిక కైశిక ద్వాదశి వ్రతంను శ్రీ యద్దనపూడి నిరంజనాచారి పంతులు నిర్వహించారు. అనంతరం హరిదాసు చే వ్రతకథా గానం జరిగాయి. అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. ఆలయం కమిటీ, గ్రామం పెద్దలు జక్కుల వీరాస్వామి, జ్వాలా చిన వేంకటేశ్వర్లు, చింతా లక్ష్మీ నారాయణ,జక్కుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తండ్రి వర్ధంతిలో పాల్గొన్న టీడీపీ నాయకులు







**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 13)** కంభం మండలం పెద్ద నల్లకాలువ గ్రామంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి .ఎన్ విజయ్ కుమార్ తండ్రి బి.దానం, మూడవ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు మద్దిపాడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యక్రమంలో తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాసరావు, ఉప్పుగుండూరి నాగేశ్వర రావు, గట్టినేని అయ్యన్న, కొండూరి ప్రభాకర రెడ్డి, దుగ్గినేని నరసింహారావు, పాతూరి నాగేశ్వరరావు, మోపర్తి సందీప్, మోపార్తి లాల్, హుదుర్, వద్దెంపూడి శ్రీనివాసరావు, పాటిబండ్ల సుబ్బారావు, కొర్రపాటి మాధవ రావు, ముప్పా రవి, మందపల్లి శ్రీనివాసరావు, మొనపటి రామకృష్ణ, గద్దం రవి, పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ కాకి శైలజ, బొమ్మల చిరంజీవి, కావూరి విజయ్ రాజ్, మద్దులూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల శ్రీశైలం ప్రాజెక్టు సందర్శన





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 13)** స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సాంకేతిక సందర్శన టెక్నికల్ సుదర్శనలో భాగంగా శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించారు. ఇండస్ట్రియల్ టూర్ ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి ఈ టెక్నికల్ విజిట్ ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు వివరించారు. టెక్నికల్ విసిట్‌లో భాగంగా శ్రీశైలం ప్రాజెక్టు అధికారి సుదర్శన్ రెడ్డి విద్యార్థులకు డ్యాం నిర్మాణం గురించి పని తీరు గురించి సవివరంగా తెలియజేసారు. ఈ సందర్భంగా అనుమతి మంజూరు చేసిన డ్యాం అధికారులకు ప్రిన్సిపాల్ , సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. సైట్ సందర్శన ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకొనే అవకాశం కల్పించి నందుకు కళాశాల యాజమాన్యంకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. సాంకేతిక సందర్శనను విజయవంతంగా నిర్వహించినందుకు సివిల్ ఇంజనీరింగ్ విభాగం ను మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ అదిమూలపు సురేష్ , కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, సివిల్ అధ్యాపక సిబ్బంది అనిల్, శ్రీరాములు, రుద్ర శేఖర్ రెడ్డి,మౌనిక కాశయ్య, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్త కళా నైపుణ్యంతో తీర్చిదిద్దిన బంగారు ఆభరణాల అద్భుత సేకరణ

**'స్వర్ణాకృతి'ని ప్రారంభించిన మలబార్ గోల్డ్, డైమండ్స్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13):** ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత విశ్వసనీయమైన బంగారు, వజ్రాభరణాల రిటైల్ చెయిన్లలో ఒకటైన మలబార్ గోల్డ్ , డైమండ్స్, ఎంతో ప్రత్యేకమైన కొత్త సేకరణ స్వర్ణాకృతి ని షోరూములో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలబార్ మానేజ్మెంట్ బృందం, స్టోర్ హెడ్, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని సమకాలీన డిజైన్లతో అందంగా సమ్మిళితం చేసి, తయారు చేసిన సున్నితమైన బంగారు ఆభరణాల సేకరణలను ఈ క్లాసిక్ క్యూరేషన్ ప్రదర్శిస్తుంది. అత్యంత నైపుణ్యం కలిగిన హస్తకళా నైపుణ్యం కలిగిన స్వర్ణకారులచే, కళాత్మకత ,నైపుణ్యం కలబోసి రూపొందించబడిన అద్భుతమైన ఈ సేకరణను, ప్రింట్ , టెలివిజన్లో ప్రదర్శిస్తూ, తమ ప్రచారానికి శ్రీకారం చుడుతోంది.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఈవో అరవిందరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 13) :** పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఈవో అరవింద్ రెడ్డి బుధవారం ఈవో బజార్లు వెంట తిరిగి సైడ్ కాలవలు వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని దగ్గరుండి పరిశుభ్రం చేయించారు. వర్షం నీరు పోయే నాళాలు బూడిపోవడంతో వెంటనే స్పందించి నాళాలను పరిశుభ్రం చేయించారు. పామూరు పట్టణాన్ని శాసనసభ్యుల డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి సహకారంతో స్వచ్ఛ పామూరు చేయాలనేదే తమ ధ్యేయమని ఈవో అరవింద్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెంట్ నరసింహ, జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలు ఢీకొని మహిళ మృతి

**కోవూరు మండలం పడుగుపాడు వద్ద ఘటన**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 13) :** కోవూరు మండలం పొడుగు పాడు రైల్వే గేటు వద్ద జరిగిన రైలు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. లేగుంటపాడు గ్రామానికి చెందిన సరోజనమ్మ (65) రైల్వే గేట్ దాటుతుండగా తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న వందే భారత్ ఎక్స్ప్రెస్ ఢీ కొట్టిం ది. ఈ సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. ఈ ఘటనలో ఆమె అక్కడకక్కడే మృతి చెందింది. సమాచార తెలుసుకున్న రైల్వే పోలీసులు



సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనపరచుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎరువులు ఎంఆర్‌పీ ధరలకు విక్రయించాలి

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 13) :** కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని కందుకూరు, వలేటివారి పాలెం, గుడ్లూరు, లింగసముద్రం, ఉలవపాడు మండలాల పరిధిలో మొత్తం వరి 136, మినుము 464, మిరప 251,పొగాకు 393 హెక్టార్లలో సాగు చేశారు. వీటికి సంబంధించి అన్ని మండలాల్లో ఎరువులు యూరియా 578.314 , డి ఎ పి 710.250, ఎం ఓ పి 55.550, సింగల్ సూపర్ ఫాస్పేట్ 362.325, కాంప్లెక్స్ ఎరువులు 1637 మెట్రిక్ టన్నులు అవసరమునకు మించి అందుబాటులో ఉన్నాయి. అన్ని ఎరువులు ఎం ఆర్ పి రేట్లకు మాత్రమే విక్రయించాలని, రైతుకు రశీదు ఇవ్వాలని, నోటీసు బోర్డు లో అమ్మకపు రెట్లు, నిల్వ చూపించాలని జిల్లా వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి సత్యవాణి తెలియజేశారు. లేనిచో అట్టి వారి పై ఎరువుల చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే లైసెన్సు తీసుకొన్న (పిఎసిఎస్) ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల వారు మార్క్ ఫెడ్ ద్వారా ఎరువులు తెచ్చుకోవాలని తెలిపారు.

## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గ్రంథాలయధికారి కే ఝాన్సీ**

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 13)** 14వ తేదీ నుంచి 20 వరకు యర్రగొండపాలెం పట్టణంలో 14వ తేదీ నుంచి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయధికారి కె ఝాన్సీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీన దివంగత ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం రోజున గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. 15వ తేదీ ఉదయం 10 గంటలకు పుస్తక ప్రదర్శన, 16న వ్యాసరచన పోటీలు , గ్రంథాలయ పితామహులకి నివాళులు, కబడ్డీ పోటీలు,17న కవి సమ్మేళనం, చెస్ బోర్డ్ పోటీలు , 18న క్విజ్ పోటీలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు, 19న మహిళా దినోత్సవ సందర్భంగా , మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 20వ ముగింపు వేడుకలు ,డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ, బహుమతులు ప్రధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని, పుస్తక ప్రేమికులు అందరూ కూడా ఈ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఉక్కుపాదం మోపిన పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 13):** మండలంలోని కందులాపురం పంచాయతీ పరిధిలోని సైదాపురం కొండను అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న మట్టి మాఫియాను కంభం ఎస్ఐ నరసింహారావు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే కొందరు వ్యక్తులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లు, జెసిబి




ద్వారా మట్టిని తవ్వి అమ్ముకుంటున్న మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను ఒక జెసిబిని అదుపులోకి తీసుకొని మట్టి మాఫియాపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పశుగ్రాసాలును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు**
**కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 13)** కూటమి ప్రభుత్వం రైతులను, పాడి- పారిశ్రమ ని ప్రోత్సహించేందుకు పశుగ్రాసంపై దృష్టి సారించందని. పశుగ్రాసం పెంచేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో సంవత్సరం పాటు రైతులకు గడ్డి పెంపకం కి వివిధ రూపాల్లో నగదు ప్రోత్సాకం అందిస్తుందని ఇలా గత టీడీపీ ప్రభుత్వం లో రైతులకు 100% రాయితీ పై గడ్డి పెంపకం రైతులకు నగదు ఇచ్చేదని, గత వైసీపీ ప్రభుత్వం లో ఈ పథకం నీరుగారిపోయిందని, మరలా టీడీపీ ప్రభుత్వం వచ్చాక కనిగిరి శాసనసభ్యులు డా ముక్కు ఉగ్ర నర్సింహా రెడ్డి గారి సూచనలు మేరకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ మేరకు రైతు లను ఆర్థికంగా చేయూత నందించే నిర్ణయం తీసుకొని దానికి సంబంధించిన జి ఓను జారీ చేశారని నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి తెలిపారు. వెలిగండ్ల టీడీపీ కార్యలయంలో మంగళవారం కార్యకర్తలు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 ఎకరాల లోపు భూమి కలిగిన యస్.సి. యస్.టి కుటుంభాలు, మరియు చిన్న సన్నకారు రైతులుకి , వ్యక్తిగతంగా రైతులు 10 సెంట్లు నుండి 50 సెంట్లు వరకు సాగు చేసుకోవచ్చు అన్నారు. రైతులు జాబ్ కార్డు, పొలం 1బి జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్, రేషన్ కార్డు



జిరాక్సు తీసుకొని స్థానికంగా ఉన్న వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, వెంకట రెడ్డి , కర్నాంటి భాస్కర్ రెడ్డి, కొండు శ్రీనువాసుల రెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, సుంకరి కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

# పుచ్చకాయలపల్లిలో పొలం పిలుస్తోంది

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 13)** మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పుచ్చకాయలపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతుల పొలాలలో ప్రత్తి పంటలో"పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి తో పాటుగా వెటర్నరీ సిబ్బంది, కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాతావరణ సూచనలకు తగినట్లుగా తెగల నివారణ చర్యలు ఎలా చేపట్టాలో తెలియజేశారు.. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్లో తెగుళ్లు రావడం జరుగుతుంది అని వాటిల్లో ఎక్కువగా వేరు కుళ్ళు తెగులు వడలు తెగులు ఆల్టర్నేరీ ఆకుమచ్చ తెగులు , పక్షి కన్ను తెగులు వంటివి ఎక్కువగా సోకుతాయని వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు గుర్తింపు లక్షణాలు రైతులకు తెలియజేశారు. వేరు కుళ్ళు తెగులు ఈ తెగులు భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు మొక్కలకు ఏ దశలోనైనా ఈ తెగులు సోకుతుందని తెలియజేశారు ఈ తెగులు సోకిన మొక్కలు భూమి నుండి పీకినా కూడా తేలికగా వస్తాయని ఈ తెగులు సోకినప్పుడు ఎదిగిన మొక్కలు కూడా వడలిపోయి పొలంలో గుంపులు గుంపులుగా ఎండిపోతాయని ఆకులు రాలిపోతాయని పేర్లపై ఉండే బెరడు పగిలిపోతుందని కొన్నిసార్లు నల్లటి చుక్కలాంటి శిలీంద్ర బీజాలు కూడా కనబడతాయని తెలియజేశారు. ఈ తెగులు సోకినప్పుడు భూమిలోని చేయమా ఉష్ణోగ్రతను బట్టి 30% నుంచి 90 శాతం వరకు పంట నష్టం వాటిల్లి అవకాశముంటుంది తెలియజేశారు దీని నివారణకు 10 గ్రా ట్రైకోడెర్మా వంటి సిలింద్ర నాశనిగానే లేదా 2 గ్రా..



కార్బన్డిజం వంటి అంతర్వాహిక శిలింద్ర నాశిని గాని విత్తన శుద్ధి చేసు కోవాలని తెలిపారు.

**పక్షి కన్ను తెగులు:**
తెగులు ఎక్కువగా లేత పేరు దశలో బీజ దళాలపై ఎరుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. ఆకు అంచుల నుంచి నల్లగా మారుతూ వస్తాయి. మొక్క ఎదిగే దశలో కాండంపై మచ్చలు ఏర్పడి బెరడు చివికి మొక్క ఎండిపోతుంది కాయలపై గుండ్రని నూనెరంగులో మచ్చలు గుంటలు ఏర్పడి ఎర్రబారుతాయి. ఈ తెగులు ఎక్కువగా వాతావరణం లో ఉన్నప్పుడు కాయలపై గులాబీ రంగులో ఉంటుంది కాయల పెరుగుదల ఆగిపోతుంది. ఈ తెగులు విత్తనం ద్వారా సోకి వాన , సాగునీటి ద్వారా పైరు కు వ్యాపిస్తుంది. ఈ తెగులు హక్కుల విత్తనానికి 3 గ్రాములు కాప్టన్ లేదా రెండు గ్రాములు కార్బన్ డిజమ్ ద్వారా విత్తన శుద్ధి చేసి అరికట్టవచ్చు.. శిలీంద్రానికి ఆశ్రయించి కలుపు మొక్కలు నాశనం చేయాలి. అదేవిధంగా కంది పంట గురించి మాట్లాడుతూ కంది పంటలో మేలైన రకాలు పురుగులు , తెగుళ్ల నివారణ చర్యలు తెలిపారు.. అదేవిధంగా అందరు రైతుల నవంబర్ నెల ఆఖరికి పత్తి పంటను దునివేయాలని , పొలం దున్నని ఎడల పత్తిలో గులాబీ రంగు పురుగు వస్తోందని, దానివల్ల పత్తి నాణ్య దెబ్బతింటుందని , కావున నవంబర్ నెల ఆఖరి కల్లా పత్తి పంటను సాగు పూర్తయ్యాల చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం రైతులకు కంది పంటల గురించి క్లుప్తంగా వివరించేటువంటి కరపత్రాలను పంచడం జరిగింది. రైతులు దీనిని ఉండే విషయాలను చదువుకొని పాటించాలని మండల వ్యవసాయ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి, వ్యవసాయ సహాయకులు లాలు నాయక్, రైతులు పాల్గొన్నారు.

## గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, నవంబర్ 13)** డిల్లీలో పార్లమెంటు భవనంలోని కమిటీ హాలులో గృహ ,పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి కమిటీ సభ్యులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టం, నేషనల్ కాపిటల్ రీజియన్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ పాత్రపై కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో సంగ్రహ సమాచారం, సూచనలపై మాగుంట శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు చర్చలు జరిపారు.





## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 13)** మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథాలయ పాలకుడు డి.కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉలవపాడులోని ప్రతి స్కూల్‌కి వెళ్లి కరపత్రాలు అందజేసి విద్యార్థులను అధ్యాపక సిబ్బందిని గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలకు ఆహ్వానించడం జరిగింది.

## ఏపీ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్

**చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసిన**
**మార్కాపురం బీజేపీ ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 13)** మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారావు మంగళగిరిలో ఏపీ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావుని కలిసి మార్కాపురం నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలపై సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలోని జిల్లాస్థాయి ప్రభుత్వ వైద్యశాల ఉన్నప్పటికీ గతంలో కంటే ఓపీలు గణనీయంగా పెరగటం వల్ల వైద్యశాలలో సౌకర్యాలు సరిపోవటం లేదు అని వైద్యశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని సూచించారు. పొదిలి పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలలో కూడా ఇన్ఫాస్ట్ ట్రక్చర్ సమకూర్చాలని విన్నవించారు. అలానే మీరు మార్కాపురం నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించి వైద్యశాలలు అభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు.

## 16వ బ్లాక్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 13)** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి బలోపేతం చేయడానికి మార్కా పూరం పట్టణంలోని 16వ బ్లాక్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 16వ బ్లాకు టిడిపి ఇన్చార్జి ధనంకుల హరిబాబు బుధవారం ప్రారంభించారు. 16వ బ్లాక్ అభివృద్ధికి ఎంతగానో టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని మనమంతా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో పనిచేసే ఎవరికి ఏ కష్టం వచ్చినా టిడిపి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యందారులపై పోలీసుల ఉక్కుపాదం

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 13)** కంభం పట్టణంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో కంభం ఎస్ఐ నరసింహారావు పలు చోట్ల సోదాలు నిర్వహించి అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి వద్ద నుండి 16 (180ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినా, తరలించినా ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినా వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# రాజకీయ ప్రయోజనాలకు విద్యార్థులను బలి పశువులు చేయకండి

**విద్యా సంవత్సరం సాఫీగా కొనసాగేందుకు తోడ్పడండి**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 13)** రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను బలి పశువులను చేయవద్దని, విద్యా సంవత్సరం సాఫీగా కొనసాగేందుకు తోడ్పడవలసిందిగా ఎస్ఎఫ్ఐ మాజీ విద్యార్థి సంఘ నాయకులు పివి శేషయ్య అధికారులను కోరారు. పీసీ పల్లి మండలం పెద్దవరిమడుగు ప్రైమరీ స్కూల్లో ప్రస్తుతం పని చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులను మార్చాలంటూ చేస్తున్న రగడ, రాజకీయరంగు పిలుపుకోవడం దురదృష్టకరం. ఈ స్కూలు మండలంలో బోధనలోను, ఉత్తీర్ణతలోనూ, ఉన్నత విద్యాసంస్థలలో నవోదయ, సైనిక స్కూల్లో విద్యార్థులకు ప్రవేశాలను సాధించడంలోను అత్యుత్తమ ఫలితాలను సాధించింది. ప్రస్తుత సమస్యను మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తల్లిదండ్రుల సమావేశానికి హాజరుకమ్మని, వారి మనోభావాలను స్వయంగా తెలుసుకొని సమస్యను పరిష్కరించండి అని కోరినా మండల విద్యాశాఖ అధికారులు మొఖం చాటేసారు. ప్రస్తుతం పని చేస్తున్న ఇద్దరిలో ఒకామె వృద్ధాప్యంతో పని నుండి మానుకున్నది కనుక ఆ స్థానంలో మరొక వ్యక్తిని నియమించుకోవడానికి అవకాశం ఉంది. రాజకీయ కారణాలతో కొత్తగా ఇద్దరు వ్యక్తులను తమవారిని నియమించాల్సిందే అని పట్టుబడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న వాతావరణం కలుషితం చేసే పద్ధతిలో రాజకీయాలు చొప్పించడం, విద్యార్థులను ఇక్కట్లకు గురి చేయడం సరైనది కాదు. తల్లిదండ్రులతో కూడిన స్కూల్ నిర్వహణ కమిటీ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల కృషిని శ్లాఘిస్తున్నది. తిండి తింటున్న విద్యార్థులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది పనితీరుపై ఎటువంటి ఫిర్యాదులు ఎవరి నుండి లేవు. పైగా విద్యార్థుల హాజరును, పాఠ్యాంశాల బోధనను మెరుగుపరుచుకునేందుకు, స్థానిక ఉపాధ్యాయులు దాతల నుండి తమ సొంత ఆర్థిక వనరులను కూడా వినియోగించడానికి చేస్తున్న కృషి అమోఘమైనది. కొత్త ప్రభుత్వం వచ్చింది కనుక మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులను మార్చాలన్న డిమాండ్‌ను ముందుకు తీసుకురావడాన్ని ఎమ్మెల్యే గారు కూడా సున్నితంగా తిరస్కరించడం జరిగింది. అయినా పట్టువదలని విక్రమార్కులవలె, అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగిన మండల విద్యాశాఖ అధికారులు స్థానిక మండల పార్టీ నాయకులు దీనిని ఒక సమస్యగా ముందుకు తీసుకురావడం వల్ల ఒరిగే ప్రయోజనం ఏమిటి. దీంతో ఈ వత్తిడి తట్టుకోలేని ప్రధానోపాధ్యాయుడు సెలవు పెట్టవలసి రావడం, సభ్య సమాజానికి ఏమి సందేశం పంపుతున్నట్లు అని పివి శేషయ్య



ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎస్ ఎం సి కమిటీ మరియు విద్యార్థుల మనోభావాలను గుర్తించి పాతవారిని కొనసాగిస్తూ, ఈ సమస్యకు ఇంతటితో ఫుల్ స్టాప్ పెట్టేందుకు విద్యా సంవత్సరం ప్రశాంతంగా నడిచేందుకు గ్రామ ప్రజలు, విద్యాధికారులు, ఎమ్మెల్యే, మండల నాయకులు తోడ్పడాలని పివి శేషయ్య కోరుతున్నారు.

## యర్రగొండపాలెం తహసీల్దార్ బాల కిషోర్‌ను కలిసిన ఆటోనగర్ యూనియన్ సభ్యులు




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 13)** యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రహరి గోడకు ఆనుకుని గత 18 సంవత్సరాలుగా వివిధ రకాల పని వారు మెకానిక్లు, ఎలక్ట్రీషన్స్, చేతివృత్తి వారి బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు, అయితే ప్రహరీ గోడ కట్టాలని వారిని వైద్యశాల అధికారులు తక్షణమే ఖాలీచేయమని నోటీసులు ఇవ్వడంతో వారు ఎక్కడికి పోవాలని వారు వారి కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ప్రత్యామ్నాయం స్థలం చూపించాలని లేకపోతే అక్కడ 60 కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ఆటోనగర్ లా స్తలం కేటాయించి వారిని ఆదుకోవాలని యర్రగొండపాలెం తహశీల్దార్ బాల కిషోర్‌ని కలిసి వినతిపత్రాన్ని అందించారు. యర్రగొండపాలెం తహశీల్దార్ బాల కిషోర్ బాధితులతో మాట్లాడుతూ వినతిపత్రాన్ని అందుకొని వారికి తగు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

## 24న గాండ్ల సంక్షేమ సంఘం

**కార్తీక వనభోజనం మహోత్సవం**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 13)** నవంబర్ 24వ తేదీ ఆదివారం రోజున పొదిలి పట్టణంలోని గోశాలలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడునని పొదిలి యూనిట్ గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణరావు తెలిపారు. ఈ కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ముందుగా శివపార్వతుల కళ్యాణం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నందున ప్రకాశం జిల్లాలోని గాండ్ల సామాజిక వర్గానికి చెందిన ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమ బద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి

**శాసనమండలి సభలో**

**ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 13)** గుంటూరు జిల్లా అమరావతి ఏపీ శాసనమండలి సమావేశాల్లో.బుధవారం కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పై తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ కొరకు జీ ఓ 114 తీసుకువచ్చిందని.. అయితే ఈ జీవో ప్రకారం కొన్ని డిపార్ట్మెంట్ ల్లో కొంతమంది ఉద్యోగులు మాత్రమే రెగ్యులర్ అయ్యారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న 3618 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు రెగ్యులర్ కాలేకపోయారని తెలియజేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరినీ రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నేటి నుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 13)** జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించ నున్నట్లు కార్యదర్శి కుమార్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రేబాలవారివీధి లోని రేబాల పట్టాభిరామిరెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీన దివంగత ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భం గా బాలల దినోత్సవం రోజున గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. 15వ తేదీ ఉదయం 10 గంటలకు పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో కృషిచేసిన దివంగత ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం వంటి మహనీయుల సంస్కరణ సభ, ప్రముఖుల ప్రసంగాలు, 17న కవి సమ్మేళనం, 18న ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు, 19న దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. 20వ తేదీన డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ, బహుమతులు ప్రధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని, పుస్తక ప్రేమికులు అందరూ కూడా ఈ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేటితరం ఐఏఎస్ దానంను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలి

**మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 13)** తాడేపల్లి మాల మహాసభ రాష్ట్రకార్యాలయంలో ఐఏఎస్ రిటైర్డు ప్రిన్సిపల్ సెక్రటరీ దానం 3వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తర్వాత మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు మాట్లాడుతూ... నేటి తరం ఐఏఎస్ వారు దానంని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను కాపాడు కోవడం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు దానం అని అన్నారు. ఉమ్మడి రిజర్వేషన్లను కాపాడు కోవడం కోసం ప్రతి ఒక్కరూ దానం గారిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలి అని అన్నారు.అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలతో తమ సర్వీస్ మొత్తం ముందుకు సాగారని, ఆయన ఆశయాల దిశగా మనందరం కలిసి ఉండి పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్య క్రమం లో దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, అంబేద్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల కృష్ణ, మాల ఉద్యోగుల సంఘం కన్వీనర్ జగదీష్, మాల మహాసభ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పై కోవూరు ఎమ్మెల్యే అసెంబ్లీలో చర్చ




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 13)** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత రెడ్డి గిరిజనల సమస్యపై బుధవారం అసెంబ్లీలో చర్చించారు. కోవూరు నియోజకవర్గంలో గతంలో మాజీ సీఎం ఎన్టీఆర్ కట్టించిన 6000 కాలనీ ఇల్లు శిధిలా వ్యవస్థకు చేరాయి అన్నారు. ఆ ఇల్లల్లో వందమంది నివాసం ఉంటున్నారన్నారు. వీరికంత నూతన ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలని ఆమె కోరారు. అదేవిధంగా ఏకలవ్య పాఠశాలలను అన్ని మండలాల్లో ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలను పెంచాలన్నారు. ఆధార్ కార్డులలో అవకతవకలు ఉన్నందున గిరిజనులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు.

## ఆలయ గాలి గోపురం నిర్మాణానికి శంకుస్థాపన

**ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 13)**నెల్లూరు జిల్లాలోని ప్రముఖ దేవస్థానమైన బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఆలయ ప్రాకారం, గాలిగోపురం నిర్మాణానికి ఈనెల 17వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు శంకుస్థాపన చేస్తున్నట్లు కావలి శాసనసభ్యులు దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. కర్ణాటక శారదా పీఠం పీఠాధిపతి విధుశేఖర భారతి పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ మృతికి మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సంతాపం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 13)** సీనియర్ జర్నలిస్టు ప్రస్తుత కొడవలూరు మండల ఆంధ్రప్రభ జర్నలిస్టు షేక్ మస్తాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంగళవారం రాత్రి మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, నెల్లూరు డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావు, స్థానిక నాయకులతో కలసి కొడవలూరులో మస్తాన్ పార్థివదేహానికి బుధవారం ఉదయం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని తెలిపారు.

# ఉత్కంఠ భరితంగా ముగిసిన మినీ బ్యాడ్మింటన్ పోటీలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)** ఒంగోలు లార్డ్ కృష్ణ ఇండోర్ స్టేడియంలో బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 11 బాల, బాలికల మినీ బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠ భరితంగా ముగిశాయి. చిన్నారులు నువ్వా నేనా అన్నట్లు చిచ్చర పిడుగుల్లా పోటీలు పడ్డారు. చిన్నారుల అద్వితీయ ప్రదర్శన ప్రేక్షకులను అబ్బుర పరిచింది. బాల, బాలికలు పదునైన షాట్స్,స్మాష్‌లతో తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా బాలికలు బ్యాట్‌తో నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడాభిమానుల మన్ననలు పొందారు. చివరి రోజు ఉదయం సెమీ ఫైనల్స్ తరువాత ఫైనల్స్ హెూరాహెూరీగా జరిగాయి. అండర్ 11 బాలుర సింగిల్స్ ఫైనల్ మ్యాచ్‌లో అనంతపురంకు చెందిన ఏ. హర్షిత్, విశాఖపట్నంకు చెందిన కే మోజెష్ పై విజయం సాధించారు. అండర్ 11 బాలికల సింగిల్ ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణ జిల్లా కు చెందిన కియా, ప్రకాశం జిల్లాకు చెందిన ఎస్‌కే రబియాపై విజయం సాధించారు. బాయ్స్ డబుల్స్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రకాశం జిల్లాకు చెందిన ఎస్‌కే ఆఫన్, ఎస్‌కే యాశీర్,ఈస్ట్ గోదావరి కి చెందిన శ్రీ రామ్ సహంత్, కే కార్తీక్ సూర్య రాయ్ పై విజయం సాధించారు. బాలికల డబుల్స్ ఫైనల్ మ్యాచ్ లో విశాఖపట్నం కు చెందిన ఎలియన్ ప్రియాంక్, శ్రీ ప్రవ్య, ప్రకాశం జిల్లాకు చెందిన ఎస్ కే రబియా, కృష్ణ జిల్లా కు చెందిన కే అధ్య పై విజయం సాధించారు మూడు రోజుల పాటు క్రీడాభిమానులు సందడితో లార్డ్ కృష్ణ స్టేడియంలో పండగ వాతావరణ నెలకొంది. చిన్నారుల కళ్ళు చెదిరే షాట్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. పోటీలను తిలకించడానికి క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఫైనల్ మ్యాచ్ లో గెలిచిన రన్నర్స్,విన్నర్స్‌కు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్. అభినందనలు తెలిపారు.విన్నర్స్,రన్నర్స్ కు అకాడమి ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీ కృష్ణ ట్రోఫీ లతో పాటు ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సర్టిఫికేట్స్ అందచేశారు. ఈ సందర్భంగా అద్దంకి మురళీ కృష్ణ మాట్లాడుతూ ఈ మ్యాచ్ లో గెలుపొందిన విజేతలు జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు క్వాలిఫై అయినట్లు




తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో అండర్ 11బాల బాలికల మినీ బ్యాడ్మింటన్ పోటీలు లార్డ్ కృష్ణ అకాడమిలో నిర్వహించడం చాలా సంతోషంగా వుందని, పోటీలలో పాల్గొన్న చిన్నారులకు, తల్లి తండ్రులకు, క్రీడాభిమానులు, కోచ్‌లకు, అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. మున్ముందు మరిన్ని జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు లార్డ్ కృష్ణ అకాడమిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేందుకు విదేశీ కోచ్ లను ఏర్పాటు చేశామని,ఔత్సాహిక క్రీడాకారులు బ్యాడ్మింటన్ శిక్షణ ఇచ్చి వారిని ఉత్తమ బ్యాడ్మింటన్ క్రీడాకారులుగా తీర్చిదిద్దే బాధ్యత లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్ చీఫ్ రెఫరి టి కృష్ణ ప్రసాద్, అద్దంకి రాధకృష్ణ మూర్తి, ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి విజయ కృష్ణ, లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి అకాడమి కార్యదర్శి, ట్రెజరర్ ఏ పద్మప్రియ, అకాడమి సభ్యులు రఘుబాబు, దండు శ్రీనివాసరావు, కోడె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)**ఒంగోలు నగరంలో వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయుకాలుష్య నియంత్రణ అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి దేశంలోని వాయు కాలుష్యం కలిగిన నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. వాటిలో ఒంగోలు నగరం ఒకటని, ఒంగోలు నగరంలో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూలకారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణకు ఒంగోలు నగరంలో పెద్దఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని, వాహనాల ద్వారా కాలుష్యం వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో తడి, పొడి చెత్తల నిర్మూలన విధానాన్ని నిబంధనల ప్రకారం చేయాలన్నారు. వాహనాలకు వినియోగించే ఇంధనం కల్తీ లేకుండా చూడాలని, ప్రతీ పెట్రోల్ బంక్ లలో సరఫరా అయ్యే ఇంధనం నిబంధనల మేరకు ఉన్నదా లేదా అని అధికారులు తనిఖీ చేయాలన్నారు. వాహనాలు కూడా నిర్దేశించిన కాలుష్యాన్ని విడుదల చేస్తున్నది లేనిది పరిశీలించాలన్నారు. ఒంగోలు నగరంలో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వాయు కాలుష్య నియంత్రపై తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు కూడా అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాఘవ రెడ్డి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వర రావు, డిటిసి



సుశీల, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాసరావు, మైన్స్ డిడి రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా సమాచారం యాప్‌లో నమోదు చేయాలి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)** మెప్మా పరిధిలో 6 పట్టణాలలో 9545 స్వయం సహాయక సంఘాలు, 93228 సభ్యులు కలరు. ఎస్‌హెచ్‌జీ ప్రొఫైలింగ్ యాప్ ద్వారా సంఘ సభ్యుల వివరాలు సేకరించి డేటాను ఆధునీకరించడం అప్డేట్ చెయ్యడం జరుగుతుంది. దీనిలో భాగంగా జిల్లాలోనీ 6 మున్సిపాలిటీల్లో 333మంది ఆర్పీలు రోజుకు రెండు గ్రూపుల సమాచారం నమోదు చేస్తారు. ఆ సమాచారం కచ్చితంగా ఉన్నదా లేదా అని 16మంది సీవో, సీఎంఎం, టీఈలు, వెరిఫికేషన్ చేయడం జరుగుతోంది. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేను బుధవారం మెప్మా పీడీ తేళ్ళ రవికుమార్ యాప్ అప్డేట్ చెయ్యడంలో రిసోర్స్ పర్సన్స్ పనితీరును పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం సంఘ సభ్యులతో మాట్లాడి మెప్మా ద్వారా అమలవుతున్న పథకాల గురుంచి వివరించారు. ఇందిరమ్మ కాలనీ 9వ డివిజన్, చెరువుకొమ్ముపాలెం, పెర్నమిట్ట ఏరియాలు సందర్శించి యాప్ ఎలా పనిచేస్తుందో పరిశీలించారు. వీరితో పాటు టెక్నికల్ ఎక్స్‌పర్ట్ దాసరి సంతోష్ కుమార్, సీఎంఎం, జి కల్పన, సీవోలు రూపాలక్ష్మి, మరియమ్మ పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలో దారుణ హత్య

విశ్వనాథరావుపేటలో ఘటన

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 13)** భార్యను భర్త హత్య చేసిన ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బోగోలు మండలం, విశ్వనాథరావుపేటలో మంగళవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్తే అదే గ్రామానికి చెందిన దత్తు అనే వ్యక్తి, తశ్రీమా (35) మూడేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందని అనుమానంతో దత్తు మంగళవారం రాత్రి గొడవపడి కత్తితో పొడిచి హత్య చేశాడు. మృతదేహాన్ని కావలి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని బిట్రగుంట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు చైర్మన్‌లను నియమించాలి

ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలకు
ఎస్సీ, ఎస్టీ డీఎస్పీలను నియమించాలి
దళిత నేత నీలం నాగేంద్రం డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 13)** ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లకు జ్యుడిషియల్ పవర్ కల్పించి చైర్మన్ లను నియమించాలని కూటమి ప్రభు త్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. బుధవారం మార్కాపురం డీఎస్పీని కలిసేందుకు వచ్చిన నీలం నాగేంద్రం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభు త్వం అధికారం లోకి వచ్చి 5 నెలలు అయినా ఇంతవరకు ఎస్సీ,ఎస్టీ కమిషన్ లకు చైర్మన్ లను నియమిచ్చలేదాన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీలకు జరిగిన దాడులకు కేసులు పెట్టటం లేదన్నారు. ఒకవేళ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టినా స్థానిక డీఎస్పీలు ఎమ్మెల్యేల కనుసన్నల్లో ఫాల్స్ గా రెఫెర్ చేస్తున్నారన్నారు. మరికొంతమంది కౌంటర్ కేసులు పెడుతున్నారన్నారు. కానీ స్థానిక కూటమి నాయకులపై గత ప్రభుత్వం లో సోషల్ మీడియా లో పెట్టిన పోస్టుల పై ఇప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేస్త్మున్నరన్నారు. ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్న ప్రతిపక్షాల రాజకీయ నాయకులపై ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ,ఎస్టీ యాక్ట్ కేసుల్లో సుప్రీం కోర్టు ఎటువంటి విచారణ లేకుండా పిర్యాదు నమోదు చెయ్యాలని ఆదేశించినా పోలీస్ అధికారులు పక్కన పెట్టేసారన్నారు. యర్రగొండపాలెం లో తూమటి చెన్నమ్మ అనే దళిత మహిళను చెత్తిస్ ఘడ్ కు చెందిన యువకుడు అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఎస్సీ,ఎస్టీ యాక్ట్ వెయ్యకుండా రేప్ జరగలేదని పూర్వపు యర్రగొండపాలెం సీఐ రాములు నాయక్ బుకాయించారన్నారు. తాను పిర్యాదు చేసి చెత్తిస్ ఘడ్ నుండి నిందితుడి క్యాస్ట్ సర్టిఫికెట్ తెప్పించరన్నారు. 8నెలల అయినా గాని చెన్నమ్మ హత్యాచార హత్య కేసులో ఫైనల్ రిపోర్ట్ ఎస్పీ కార్యాలయానికి చేరలేదాన్నారు. అందుకే గతంలో ఉన్నట్టు ప్రతి జిల్లాకు ఇద్దరు ఎస్సీ,ఎస్టీ,డీఎస్పీ లను వెంటనే నియమించాల న్నారు. వర్గీకరణ అమలుకు కమిషన్ వేస్తాను అంటున్న ముఖ్య మంత్రి చంద్రబాబు ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లకు వెంటనే చైర్మన్ లను నియమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం గిరిజన నాయకులు గంట సుబ్బారావు, మార్కాపురం మాల మహానాడు నాయకులు మల్లపోలు సంతకుమార్ , కాకుమాను రవి తదితర నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు హెచ్‌ఐవీ ఎయిడ్స్ పై అవగాహన




**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 13)** హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సును బుధవారం మండలంలోని శ్రీ గౌతమ్ జూనియర్ కాలేజ్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు హ్యాండ్సఫ్ కంప్రెషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మీకు తెలుసా హెచ్‌ఐవి గురించి అనే అవగాహన కార్యక్రమంనకు ప్రాజెక్ట్ మేనేజర్ విజయ కుమారి అధ్యక్షత వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టీచర్స్ హాజరయ్యారు. ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ హెచ్‌ఐవి నాలుగు రకాలుగా వ్యాపిస్తుంది. సురక్షితం కానీ లైంగిక సంబంధాల వలన కలుషితమైన సూదులు సిరంజీల ద్వారా కలుషితమైన రక్తమార్పిడి ద్వారా హెచ్‌ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుంది ఎలా వ్యాప్తి చెందదు. హెచ్‌ఐవి వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై, సుఖ వ్యాధులు గురించి మాట్లాడటం జరిగింది. 2017 యాక్ట్ ,ఏఆర్టి మందుల గురించి క్షయ వ్యాధుల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సదస్సుకు ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, టీచర్స్ ,హెచ్ ఓ సి సిబ్బంది ఓ అర్ డబ్ల్యు శ్రావణి పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com